# ఇంటినుంచి వెళ్లిన యువకుడు కనిపించడం లేదు

- ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వగలరు
- కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల విజ్ఞప్తి



వర్ధన్నపేట, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పొట్లపెల్లి మహేష్ 29సం: అనే యువకుడు కనిపించడం లేదు. శుక్రవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత 5 రోజుల నుంచి మహేష్ కనిపించడం లేదని చెబుతున్నారు. దుర్గాదేవి నిమజ్జనం మరుసటి రోజు విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి వెళ్లినట్లు వారు భావిస్తున్నారు. బైక్ రైల్వే స్టేషన్ లో మహేష్ ద్విచక్ర వాహనం పార్క్ చేశాడని, మహేష్ కాస్త తడబడుతూ మాట్లాడతాడని, కాస్త వినికిడి లోపం ఉందని తెలుపుతున్నారు. ఆచూకీ తెలియకపోవడంతో మహేష్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పైన తెలిపిన ఆనవాళ్ళతో ఎవరికైనా మహేష్ కనిపిస్తే 8008973787, 9000414579 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# మాల, మాల ఉపకులాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి



వరంగల్, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): నేడు హన్మకొండలోని కేఎల్ఎన్ కన్వెంషన్ హాల్ చింతగట్టు క్యాంపు వద్ద నిర్వహించే మాల, మాల ఉపకులాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని శుక్రవారం మాల మహానాడు జిల్లా నాయకులు మన్నె బాబురావు పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 సమయానికి ప్రారంభం కానుందని తెలిపారు.పాలకుల కుట్రలను ఓడించి, హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరముందన్నారు

మాల, మాల ఉపకులాల బందువులు, ఉద్యోగులు రాజకీయాలకతీతంగా, స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి



వర్ధన్నపేట, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త):
విద్యుదాఘాతంతో రైతు బాల్య కుమారస్వామి మృతి చెందారు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు వారి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముదరకోల రమేష్ ఎంజీఎం పోస్టుమార్టం వద్ద బాధిత పరామర్శించి, రైతు కుమారస్వామి మృతదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్లకొండ రమేష్, మేడగని యాకయ్య, భాస్కర్ల చందన్, గ్రామస్తులు దోమటి శ్రీకాంత్, పోస్ట్ రాజు, వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పాలకుర్తి, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి, రాయపర్తి గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధర పొందాలని అన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ దేవి, డిఎంఓ సురేఖ, డిఎం సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి, డిపిఎం భవాని, తహసిల్దార్ ఏం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఏపీఎం కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈ రెడ్డి నర్సింహా రెడ్డి, మచ్చ నీలయ్య, గబ్బెట బాబు, సీసీలు యాదగిరి, పావని, దేవేంద్ర, అనిత, రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే



రాయపర్తి, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఈదునూరి బన్ని, ఎర్ర చింటు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం బాధిత కుంటుంబ సభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, చిర్ర మల్లయ్య తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

- అత్తి కుమారస్వామి కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. బలే రాజు గౌడ్ వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, పట్టాపురం రాజు, జుట్టుకొండ రాజు, నరుకుడు రవి మండల ఎస్సీసెల్ కన్వీనర్, వల్లందాస్ నర్సయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు కుమారస్వామి, మోడం రమేష్, పట్టాపురం కొమురయ్య, బైరి ఎల్లేష్, జుట్టుకొండ దేవేందర్, బిక్షపతి, వీరయ్య, వేణు, వెంకటేష్, అనిల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పథకం విజేత దీప్తి జీవంజికి సన్మానం



పర్వతగిరి, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పారఒలంపిక్స్ లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. రాబోయే రోజులలో ప్రపంచ స్థాయిలో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మాజీ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని బ్రేక్ ఫాస్ట్ పెడితే పిల్లలు ఎలా తింటారు?

- డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూం పరిశీలించిన కలెక్టర్
- మాస్టర్లను వెంటనే తీసివేయాలని అధికారులకు సూచన
- ప్రిన్సిపల్ సరితకు షాకోజ్ నోటీస్



రాయపర్తి, అక్టోబర్ 18,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, తిర్మలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని పరిసరాలను, డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూం ను పరిశీలించారు. విద్యార్థులకు తయారు చేసిన బ్రేక్ ఫాస్ట్ పులిహోర పరిశీలించి, పులిహోర నాణ్యత లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి, వంట మాస్టర్లను వెంటనే తీసివేయాలని అధికారులకు సూచించారు. ఇలాంటి బ్రేక్ ఫాస్ట్ పెడితే పిల్లలు ఎలా తింటారని నిల దీశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన ప్రిన్సిపల్ సరితకు షాకోజ్ నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలలను తీర్చిదిద్దాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వారి వెంట తహసిల్దార్ ఎం. శ్రీనివాస్, ఎంపీడీవో జి. కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

